కాంగ్రెస్ వస్తే గోస తప్పదు

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి
- ఆరగిద్దలో 'ఇంటింటికీ కృష్ణన్న' ప్రచారం

గట్టు, అక్టోబర్ 22 : కాంగ్రెస్ వస్తే మునుపటి గోస తప్పదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి హెచ్చరించారు.'ఇంటింటికీ కృష్ణన్న' ప్రచారయాత్రలో భాగంగా సాకేత్‌రెడ్డి ఆరగిద్దలో గడప గడపకూ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఆయన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాకేత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో పట్టణాలు, గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతు బాగుంటేనే అందరూ బాగుంటారనే ఉద్దేశంతో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. అభివృద్ధికి అలాగే కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని బండ్ల సాకేత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు ప్రజలవైపు కన్నెత్తి చూడని ప్రతిపక్షాలు ఓట్లకోసం మాత్రమే ప్రజల వద్దకు వస్తున్నాయని మండిపడ్డారు. ఆకర్షణీయమైన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పటేల్ యోగేశ్వరి, ఎంపీటీసీ బోయ లక్ష్మి, ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, ఉప సర్పంచ్ శాంతమ్మ, నాయకులు మధు, రామకృష్ణనాయుడు, వెంకటేశ్, జయరాం గౌడ్, బస్సన్న, గోపాల్ పాల్గొన్నారు.

బండ్ల సాకేత్‌రెడ్డికి తిలకందిద్దుతున్న చిన్నారి

బీఆర్ఎస్‌ను వీడేదిలేదు

- మరోసారి అధికారం చేపట్టడం ఖాయం
- జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్‌బాసు హనుమంతు

మంత్రి కేటీఆర్‌తో నాయకులు

గట్టు, అక్టోబర్ 22 : బీఆర్ఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వీడేదిలేదని భార్యభర్తలు జెడ్పీటీసీ బాసు శ్యామల, బలిగెర సర్పంచ్ బాసు హనుమంతు స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల గద్వాల ఇన్‌చార్జి రాకేశ్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను హైదరాబాద్‌లో శనివారం రాత్రి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉన్నామని, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులతో మాట్లాడి బీ ఆర్ఎస్‌వెంటే ఉండాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వెంటే నడుస్తూ, ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలుపులో తమ భాగస్వామ్యం ఉంటుందన్నారు. గట్టు మండలంతోపాటు నియోజకవర్గంలో ఉన్న మండలాల్లోని బోయ వాల్మీకులను ఒకేతాటిపైకి తీసుకువచ్చి వారందరూ బీఆర్ఎస్ వైపు నడిచేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కాగా, జెడ్పీటీసీ, సర్పంచ్ ఇతర పార్టీలో చేరుతున్నారని కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి బ్రేక్ పడింది.

స్వామివారికి వెండి వితరణ

మల్దకల్, అక్టోబర్ 22 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామికి, దేవతా మూర్తులకు భక్తుల సహకారంతో వెండి తొడుగు తొడగాలని ఆలయాధికారులు నిర్ణయించారు. వెండి సేకరణలో భాగంగా ఆదివారం గద్వాల్ పట్టణానికి చెందిన శ్వేతా, నర్సింహులు 133 గ్రాముల వెండిని వితరణ చేశారు. దాతలు సమర్పించిన వెండిని అర్చకుడు మధుసూదనాచారి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బాబురావు, చంద్రశేఖర్ రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ దళ కార్యాలయంలో ఆయుధపూజ

గద్వాల అర్బన్, అక్టోబర్ 22 : విజయదశమిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఆయుధపూజ నిర్వహించారు. ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ రవి ఆయుధాలకు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం కృషి చేస్తున్నదన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సాయుధదళ డీఎస్పీ ఇమ్మానియేల్, ఆర్ఐలు వెంకటేశ్, హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు : ఎస్పీ

గద్వాల అర్బన్, అక్టోబర్ 22 : చెడుపై సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి(దసరా) పండుగను జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎస్పీ రితిరాజ్ ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమంగా మద్యం తరలిస్తే చర్యలు

గద్వాల అర్బన్, అక్టోబర్ 22 : మద్యం తరలింపు చేసే వ్యక్తులపై ఆదివారం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆబ్కారీశాఖ ఎస్సై రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గట్టు మండలంలోని ఇందువాసి, బోయలగూడెం, మాచర్ల తదితర గ్రామాల్లో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మాచర్లలో ఇద్దరు వ్యక్తుల నుంచి మద్యం బాటిళ్లను పట్టుకున్నామని, వాటి విలువ రూ.5వేలకుపైగా ఉంటుందన్నారు. చెన్నప్ప, భీమన్నపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఉమిత్యాలతండా సమీప గుట్టలో గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన 200 లీటర్ల బెల్లం పానకం, బెల్లం స్వాధీనం చేసుకున్నారు. అలాగే ధరూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించగా, కోతులగిద్దలో అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాన్ని గుర్తించి 200 లీటర్ల కల్లును పారబోసి రంగస్వామిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గద్వాల పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు 150 లీటర్ల కల్లును నిల్వ ఉంచగా, పారబోసినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గట్టు, అక్టోబర్ 22 : విద్యుదాఘాతంతో రైతు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మండలంలోని వాయిల్‌కుంటతండా శివారులో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్‌నాయక్(45) వరి పంటకు నీళ్లు పారించడానికి పొలానికి వెళ్లాడు. పక్క పొలం వారి బోర్ నుంచి నీటిని తరలించేందుకు గన్‌పైప్‌లను సిద్ధం చేస్తుండగా పక్కనే తేలి ఉన్న విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటేశ్‌నాయక్‌కు భార్య నీలమ్మ, ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు.

జయజయహే మహిషాసుర మర్ధిని

జమ్ములమ్మ ఆలయంలో మహిషాసుర మర్ధిని రూపంలో అమ్మవారు

గద్వాల టౌన్, అక్టోబర్ 21 : జగన్మాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గద్వాల కోటలోని భూలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంతోపాటు ప్రధాన ఆలయాల్లో వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ రోజు ఆదివారం అమ్మవారు భక్తులకు మహిషాసుర మర్ధినిగా, దుర్గామాతగా దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో, అలాగే ప్రత్యేకంగా వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో చండీహోమాలు నిర్వహించారు. అలాగే మహిళలు కుంకుమార్చనతో అమ్మను భక్తితో కొలిచారు.

కన్యక పూజ..

పూర్ణకృష్ణవేణి నదీ హారతి సేవా సంఘం ఆధ్వర్యంలో నదీ అగ్రహారం వద్ద కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ వాయనం సమర్పించి, మహాహారతి సమర్పించారు. అలాగే నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కన్యక పూజ లు చేశారు. చిన్నారులకు బాలపూజ చేశారు.

దుర్గాదేవి అలంకరణలో..

మల్దకల్, అక్టోబర్ 22 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారిని దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు.

జములమ్మ ఆలయంలో..

గద్వాల రూరల్, అక్టోబర్ 22 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారు ఆదివారం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్‌పర్సన్ గాయత్రి, ఈవో పురేందర్, ఆలయ డైరెక్టర్లు ఓంప్రకాశ్ కాంబ్లే, నాగరాజు పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు, అక్టోబర్ 22 : గట్టు అంబాభవానీ ఆలయంలో ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్ర సాదాలు అందజేశారు. ఎస్ ఎస్‌కే సమాజ్ సభ్యులు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవార్లకు పూజలు చేశారు.

గంటవీధిలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న ఎంపీపీ రాజారెడ్డి

మల్దకల్, అక్టోబర్ 22 : అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రకటించిన గద్వాల బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నేతువానిపల్లిలో సర్పంచ్ వీరేశ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, విక్రమసింహారెడ్డి హాజరై మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరించాలన్నారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను తెలిపి కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యేగా బండ్లను గెలిపించుకోవాని కోరారు. సమావేశంలో సత్యారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

HOUSE FOR SALE

★House for sale. ఇల్లు అమ్మబడును. శుభాష్‌వాడ, వనపర్తి టౌన్‌లో సెల్ : 9160161006.

NT- MBNR

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

CHANGE OF NAME

I, **TAJUDDIN** S/o **MOHAMMED BASHEERUDDIN**, aged 36 years, residing at H.No. 6-5-55/H/10/E/A/1, Habeeb Nagar, Mahabubnagar, T.S.-509001, hereby announce that I have officially changed my name to **TAJUDDIN MOHAMMED** for all future purposes

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794